2021 VOL.2
ISSUE 25
FEB-MAR

(DEEMED TO BE UNIVERSITY)



NEWSLETTER

# THE LYCEUM

VOICE OF ECM

# CONTENT


1. About The Department — 3
2. Faculty Article — 4
3. Student Article — 5
4. Faculty Achievements — 8
5. Student Poetry — 11
6. Student Coordinators — 12



## CHIEF EDITOR

**Dr.M. Siva Ganga Prasad**
**PROFESSOR & HOD**

## EDITORIAL TEAM

**Smt.P.S.G.Aruna Sri**
**Deputy HOD, ECM**

**Dr.K.Venkata Ratnam**
**Assoc. Professor**

**Mrs.K.Krishnaveni**
**Asst.Professor**

## ADVISORY BOARD

**Dr.N.Venkataram**
**PROFESSOR & PRO VC**

**Dr.Suman Maloji**
**PROFESSOR & HOD ECE**

**Dr.J.K.R.Sastry**
**PROFESSOR**

# ABOUT THE DEPARTMENT

Department of Electronics and Computer Science (ECS) is a course that aims to combine two separate fields of engineering to meet demands mode by electronics and computer industries.This program has been developed in response to the industry dem ands to develop students hardware and software engineering skills in an integrated way. Our curriculum focuses on many real-time applications, which includes smart homes, smart city, smart traffic management, smart agriculture, healthcare opp lications, web designing, cyber security, automotive electronics, environmental monitoring etc.



The undergraduate course mainly focuses on electronics courses like analog electronics, digital electronics, embedded system, communication system and computer courses like logical thinking, doto structures and algorithms, DBMS, Web development, computer network, software engineering. Internet of Things (IoT), Machine Learning, Artificial Intelligence, Deep Learning etc. Our department provides a specialization in Embedded Systems, Web Technologies, IoT (Internet of thi ngs), VLSI, Artificial Intelligence and Machine Learning etc.And department offering one Post Graduation programme, (Embedded Systems) which suits for industrial needs.



The Course helps the students to enter into various professions as Embedded Engineers, Firmware Engineers, Software Engineers, Software Developers, Web Application Developers, IoT Application Developers, Automobile Electronics Engineers, ICT (information Communication Technology) Engineers, VLSI Engineers, Forensic Engineer etc. Many companies need engin eers with hardware and software knowledge, and our students cofer to their requirements. Our department provides profic iency in many aspects of the student's career like assistance for master degree program both in and out of the country thro ugh GATE, GRE, TOFEL, IELTS etc.



## OUR VISION

To import value-based, state-of-the-art education and motivate students to become socially committed professionals for their overall development

## OUR MISSION

To promote innovation centric education and perform cutting edge research in interdisciplinary and multidisciplinary areas

# FACULTY ARTICLE

Imagine You have an exam.
So you started early from home.
But you are stuck in long traffic, and there is no other way out.
Got delayed. You missed the exam.
Something similar happens when you become the victim of a Denial-of-Service **(DoS) attack**

## DoS attack?

Network resources like web servers have a finite limit to the number of requests that they can service simultaneously.
In a DoS attack, hackers send illegal requests until the network becomes inaccessible for authentic users due to heavy traffic — in short, they take down the network.
Banks, e-commerce, media companies, government entities, and businesses tha depend on online services are the main targets.
DoS attack costs a company not only its reputation but also a huge financial loss
Make sure your software is up to date.
Secure your Wi-Fi routers. Set a strong password.
Never click on suspicious links in emails or download files from unknown sources.
Be careful with your online chats with strangers. Never share your personal information or click on suspicious links.
Cover your webcam with a sticker or tape. You can also purchase covers online that are designed to attach to your webcam.
Install and run security software on your devices.



Mrs. K.Krishnaveni
Assistant Professor



# STUDENT ARTICLE

## ఓ అమ్మాయి కన్నీటి వ్యథ 😥



ఈ సమాజమే ఒక అబద్ధం.నిజాయితీగా, నిర్భయంగా మనం అందరం గుమ్మం బయట నీతులు చెప్పి, గుమ్మంలోపల బూతులు మాట్లాడే అంత నీచమైన, సమాజంలో బ్రతికేస్తూ ఉన్నాం.
ఇంత గొప్పది అయినా ఈ సమాజంలో ఉన్నవాళ్లు అంతా ఏడుస్తూ ఉన్న వాళ్లను చూసి, నవ్వుతూ ఉంటారు.నవ్వుతూ ఉన్న వాళ్ళని చూసి ఏడుస్తూ ఉంటారు.
ఇలాంటి ఉన్నతమైన వాళ్లు ఉన్న ఈ సమాజానికి భయపడే వాళ్ళమే నువ్వు నేను...
నేటి సమాజంలో ఉన్నవాళ్లకి...సిగ్గు శరం, మానం - మర్యాద,కులం - మతం, చిన్న-పెద్ద, ఆడ- మగ, పరువు-ప్రతిష్ఠ. ఇవి ఏమి కాకుండా కేవలం డబ్బు ఒక్కటుంటే చాలు అనుకుంటారు. కానీ అదే డబ్బు నిన్ను నీకు కాకుండా చేస్తుంది.



నా దృష్టిలో సమాజం అంటే మన మనసు...!అది ఒప్పు అంటే ఒప్పు తప్పు అంటే తప్పు..!
ఆడదానిని చులకనగా చూడటం ఆనాటి కాలం నుండి ఈ నాటి కాలం వరకు ఎన్నో తరతరాల నుండి మనం చూస్తున్నదే కదా! చూసే కళ్ళలో గానీ, చూసే చూపులో గానీ ఎలాంటి మార్పు లేదు.
ఏమైనా మారిందా! అంతెందుకు అండి, ఓ అమ్మాయి అలా రోడ్ మీద వెళ్తుంటే చూసే ప్రతి కన్ను ఆ అమ్మాయిని నీచమైన చూపులతో తాకుతునే ఉంటాయిగా!
ఎందుకు అంటే కొంతమందికి ఆడది అంటే ఒక చులకన భావం.
మగాడు ఆడదాన్ని చూసిన వెంటనే వాడి వక్ర ఆలోచనలో ఆమెను ఊహించేసుకుంటాడు.
అంతే గానీ ఆ ఆడదాని స్థానంలో తన చెల్లినో, తల్లినో అసలు ఊహించుకోడు.
ఎందుకు అంటే వాడి దృష్టిలో తన చెల్లి, తల్లి గొప్పవాళ్లు మిగతా ఆడవాళ్లు అంతా పడక సుఖం కోసం ఉన్నారు అని తన అభిప్రాయం. ఎప్పుడు అయినా ఎవ్వరైనా పద్ధతిగా ఆలోచించారా?
అసలు ఆలోచించం...!



ఇలాంటివెన్నో మన జీవితంలో దాటేసి వెళ్ళిపోతూ ఉంటాం.అలాంటివి సంఘటనలు చూసినా దీనిలో కొత్త విషయం ఏముంది బ్రతకడం అలవాటు చేసుకున్న మగాడు బరితెగించి ఎంత మంది ఆడవాళ్లతో తిరిగితే వాడిని గొప్పవాడు అంటారు, అదే ఆడది రక్త సంబంధీకులతొ మాట్లాడితేనే నీచంగా ఆలోచిస్తారు.



అసలు ఆడ మగ కలయిక వలనే కదా ఈ సృష్టి ఆరంభం అయ్యింది అంటే ఈ ఇద్దరిలో ఎవరు లేకపోయినా సృష్టి గమనం ఆగిపోతుంది...
అలాంటప్పుడు ఈ భూమ్మీద సమాన హక్కులు ఇద్దరికీ ఉండాలిగా..?ఎందుకు తేడా చూపిస్తున్నారు.
అంతవరకు ఎందుకు అండి,జంతువులలో ఆడది పుడితే పండగ చేసుకుంటారు.ఎందుకు అంటే అది పాలు ఇస్తుంది కాబట్టి అదే మనుష్యులలో ఆడ పిల్ల పుడితే దూరంగా విసిరేస్తున్నారు.
జంతువుల పాలకు ఉన్న విలువ అమ్మ పాలకు లేదా...? ఆడది అంటే పడక గదిలో ఒక యంత్రం అని భావించిన అంత కాలం ఈ సమాజం ఇలానే ఉంటుంది. అయినా ఈ సమాజంలో ప్రేమలు, అప్యాయతలు అంటూ ఏమి లేవు.ఎక్కడ చూసినా స్వార్థం,దేనిలో చూసినా స్వార్థం.

ఎంతమంది భర్తలు వాళ్ళ భార్యలకు తెలియకుండా బయట అక్రమ సంబంధాలు పెట్టుకోవడం లేదు,
ఎంతమంది భార్యలు వాళ్ళ భర్తలకు తెలియకుండా వేరే మగాళ్ళతో తిరగడం లేదు.
ఇంత జరుగుతున్నా,ఈ విషయం అందరికి తెలిసినా,ఎవరికి ఏమి తెలియనట్టు ఆ భార్యభర్తలు ఇద్దరు పగలు ఏమో ఎవరి ప్రపంచంలో వాళ్లు ఉంటూ,రాత్రికి మాత్రం ఒక గూటికి చేరి,ప్రపంచంలో మమ్మల్ని మించిన అన్యోన్య దంపతులు లేరు అన్నట్టు ప్రవర్తిస్తూ ఉంటారు.
ఎంత విచిత్రమో కదా..!అయ్యో,మేము తెలియక తప్పులు చేసాం అంటే ఎవరు నమ్మతారు...? అందరు తెలిసే తప్పులు చేస్తారు.చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం మరొక తప్పు చేస్తూ బ్యాంకులో బాలన్స్ పెంచుకున్నట్లు పాపాల బాలెన్స్ కూడా పెంచు కుంటున్నారు కదా..!
ఒక్కోసారి చేసిన పాపం బయట పడుతుందేమో అని హత్యలు చేయడానికి కూడా వెనుకాడని సమాజంలో బ్రతికేస్తూన్నాం.
అయినా నువ్వు గుర్తు పెట్టుకోవలసిన విషయం ఒక్కటి ఉంది,అది ఏంటీ అంటే...
ఆడది బజారుది అయినా...
బరి తెగించినది అయినా...
పతివ్రత అయినా...
పదిమందితోతిరిగింది అయినా సరే...
తన కన్న బిడ్డలకు తాను అమ్మే...తన అన్నయ్యకు తాను చెల్లే...!
ఆడ మగ ఇరువురి అంతర్గత భావాలు సముద్రపు లోతంత ఉంటాయి...
ఎవరి భావాలను తక్కువ చెయ్యలేం...
మగాడు శరీరానికి చెమటలు పట్టాలి అని అనుకుంటాడు...
ఆడది మనసుకి చెమటలు పట్టాలి అని అనుకుంటుంది...!
ఈ విషయం కొంతమంది ఏ మాత్రం అర్ధం కాదు.ఆడదాని ఇష్టాలకు ఏ మాత్రం గౌరవం ఇవ్వకుండా తనని అనుభవించి పైశాచిక ఆనందాన్ని పొందుతాడు. ఇదంతా నేను సమాజాన్ని ద్వేషిస్తూ చెప్పడం లేదు. ఒక అమ్మాయిని నీచంగా చూడాలనుకుంటున్న సమాజం మార్పు చెందాలని ఆశిస్తూ చెప్తున్నాను...!
మనుషులంతా మంచోళ్ళే, ఆ మంచితనాన్ని కాపాడుకోవడానికి మాత్రమే చెడ్డవాళ్లుగామారుతున్నారు అంటే నేను నమ్మను. వారి మంచితనం ఎవరికి ఉపయోగపడుతుంది.వాళ్ళ కుటుంబాల కోసం, వాళ్ళ కుటుంబాల పరువు కోసం అంతే గానీ మనలాంటి వాళ్ళ కోసం కాదు. ప్రతి రోజ మన మధ్యనే తిరుగుతూ, మన నీడలా మనతోనే ఉంటారు ఈ మంచివాళ్లు.


ఎటు పోతున్నాం మనం...ఏం సాధిస్తూన్నాం మనం.
ఆధునికతను పెంచుకుంటూ, నైతికతను కోల్పోతున్నాం.
విజ్ఞానం అభివృద్ధి చెందుతూ ఉంటే...,మనం ఇంకా అజ్ఞానంలోనే బ్రతికేస్తూన్నాం.
మానవత్వాన్ని కోల్పోతూ, విచక్షణ లేని బ్రతుకులు సాగిస్తూన్నం.తప్పు చెయ్యాలని ఆలోచన వచ్చినప్పుడు నిన్ను,నువ్వు అదుపులో పెట్టుకోవడం నీకు మాత్రమే కాదు,నీ చుట్టూ ఉన్న సమాజానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. అంతే తప్ప...నీ ఆనందం, నీ సంతోషం కోసం మాత్రమే ఆలోచిస్తే అప్పుడు నువ్వు మనిషిలా ప్రవర్తించవు.అడవిలో మృగం కన్నా ఘోరం గా నీ ప్రవర్తన ఉంటుంది.
ఈ భూమ్మీద ఏ జీవరాశికి లేని గొప్ప అవకాశం దేవుడు మన మనుషులకి ఇచ్చాడు.
అదే మంచి, చెడుల తేడా తెలుసుకునే విచక్షణాజ్ఞానం.

ఆ జ్ఞానాన్ని నువ్వు సరిగ్గా వినియోగిస్తే నిన్ను మించిన యోగి ఈ ధరణి పై ఉండడు.
ఉన్న ధన, కామా, క్రోధ, మద, మత్సరాలు అప్పుడే నీలో నీ ఆధీనంలో ఉంటాయి...
లేకుంటే పలుపుతాడు తెంచుకున్న పశువులామారి,ముక్కు పచ్చలారాని ఆడ పసికందు నుండీ కాటికి
కాళ్లు చాచిన వృద్ధురాలి వరకు నీ ప్రతాపాన్ని చూపిస్తూ పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తున్నావు...
లే ఇక...ఇప్పటికి అయినా ఆ వక్ర బుద్ధిని మార్చుకో.బోగిలా కాకుండా యోగిలా మారు.
నీ చుట్టూ ఉన్న సమాజాన్ని ఆనందంగా బ్రతకనివ్వు.

**కొందరి జీవితాలు బావుంటాయి...**
**మరికొందరి జీవితాలు అర్థంకాని ఓ ప్రశ్నల మిగిలిపోతుంటాయి...!**
**కొందరు చేసిన తప్పులకు అందరినీ నిందించలేం...**
**కొందరు మంచివారు ఉన్నారు అలానే చెడ్డవారు కూడా ఉన్నారు.**
**ఈ సమాజంలో వ్యక్తులు ఆలోచనల్లో మార్పు వస్తేనే సమాజం బావుంటుంది.**
**కొందరి ఆలోచనల్లో మార్పు రావాలన్నదే నా ఈ చిన్న ప్రయత్నం...!**
**ఏదైనా ఇబ్బంది కరంగా ఉంటే మన్నించగలరు🙏🙏**

**~~NAren**



**P.NARENDRA**
**190050053**

# FACULTY ACHIEVEMENTS





WILEY

## Reviewer Certificate

This certificate is awarded to

**DR. VENKATA KOLLURU**

for serving as a reviewer for

***International Journal of Circuit Theory and Applications***

International Journal of Circuit Theory and Applications

**Thank you for reviewing 1 manuscript in 2021**

21 February 2022
**Date**

Ahmed El Wakil
**Editor-in-Chief**





No: ATAL/2022/1643711878

ATAL

AICTE

AMITY UNIVERSITY LUCKNOW

ALL INDIA COUNCIL FOR TECHNICAL EDUCATION

Nelson Mandela Marg, Vasant Kunj, New Delhi – 110 070

AICTE Training and Learning (ATAL) Academy

*Certificate*

This is certified that P S G ARUNA SRI, Associate Professor of Koneru Lakshmaiah Education Foundatio participated & completed successfully AICTE Training And Learning (ATAL) Academy Online Advanced FDP on "Quantum Computing-Building Concepts" from 07/02/2022 to 11/02/2022 at Amity Institute of Information Technology, Amity University Uttar Pradesh, Lucknow Campus.

Advisor-I, ATAL Academy
Mamta Rani Agarwal

Coordinator

# FACULTY ACHIEVEMENTS

संख्या/No. 16-13/21-22/NEP/Engg./Telugu

भारत सरकार
वैज्ञानिक तथा तकनीकी शब्दावली आयोग
शिक्षा मंत्रालय
( उच्चतर शिक्षा विभाग )

फोन/Ph. : 011-26105211
011-20867170
011-20867172
वेबसाइट/Website : www.cstt.education.gov.in
www.csttpublication.mhrd.gov.in

सत्यमेव जयते

**GOVERNMENT OF INDIA**
**COMMISSION FOR SCIENTIFIC AND TECHNICAL TERMINOLOGY**
Ministry of Education
Department of Higher Education

पश्चिमी खंड VII, रामकृष्ण पुरम, सेक्टर-1
West Block VII, R. K. Puram, Sector-1
नई दिल्ली/New Delhi-110066

To,

**Dr. Mohammed Ali Hussain , Associate ,Dean R & D,Professor**
**Department of Electronics/ CSE**
**KLEF (Deemed to be University)**
**Guntur Dist.Andhra Pradesh Date: 02.03.2022**

**Subject: Invitation as Subject/Language Expert to attend the online and physical meeting for the preparation of "Comprehensive Glossary of Engineering (English-Hindi-Telugu)".**

Sir/ Madam,

The Commission for Scientific and Technical Terminology (CSTT) was established on October 01, 1961 in pursuance of a Presidential Order dated April 27, 1960 with the objective to evolve Technical Terminology in Hindi and all other Indian Languages of 8th Schedule of Constitution of India. The Commission has already prepared and published a number of glossaries in different subjects in Hindi and other Indian languages.

Keeping in view National Education Policy -2020, the Commission is preparing a Glossary of Engineering(English-Hindi-Telugu)

The Commission has already prepared a Comprehensive Glossary of Engineering (English-Hindi) which contains around 54000 terms. In this context for the evolution of Telugu equivalents of above said glossary, an online meeting was organized from dated **21.02.2022 to 25.02.202.**

Now CSTT has decided to organize next online and physical meeting as per details below:-

| S.No. | Dates of Meeting | Mode | Vanue/Plateform | Time |
|---|---|---|---|---|
| 1 | 03.03.2022 to 07.03.2022 | Online | Google meet | 10 AM to 5 PM |
| 2 | 09.03.2022 to 15.03.2022 | Offline/Physical | MANUU,Hyderabad | 10 AM to 5 PM |
| 3 | 23.03.2022 to 28.03.2022 | Offline/Physical | MANUU,Hyderabad | 10 AM to 5 PM |

You are invited to participate in this meeting to contribute as a **Subject/Language Expert.**

**Dr. Bonthu Kotaiah** Assistant Professor, Department of Polytechnic, Computer Science and Information Technology School of Technology, Maulana Azad National Urdu (A Central University) Gachibowli, Hyderabad is the Coordinator of the all above said meeting. It is expected that you will coordinate with **Dr. Bonthu Kotaiah** all meeting related issues and may contact to the undersigned /Er. J.S. Rawat, Asstt. Scientific Officer also.

**Nominated as Subject Expert To work for Government of India, Commission for Scientific and Technical Terminology, Ministry of Education, Department of Higher Education.**

# FACULTY ACHIEVEMENTS



ORACLE
University

Oracle Certified Foundations Associate

Certificate of Recognition

Sridevi Sakhamuri

Oracle Cloud Infrastructure Foundations 2021 Certified Associate

This certifies that the above named is recognized by Oracle Corporation as Oracle Certified.

February 21, 2022

Date

Damien Carey
Senior Vice President, Oracle University

ORACLE Certified Foundations Associate

7523830OCIBF2021

## POETRY

ఓ మగువా...
పెదవితో పొమ్మంటారు..కన్నులతో కావాలంటారు...!
చేతులతో చెరవవ్వమంటారు..మాకు అర్థం కావు మీ చేతలెప్పటికి..!
ఓసారి ముద్దుగా మాట్లాడతారు..ఇంకోసారి రాకసిల గోల చేస్తారు..!
మరోసారి ఆప్యాయంగా ఆదరిస్తారు...
మాకు అర్దం కావు మీ ఆలోచనలెప్పటికి...!
కోపంగా తిడతారు..తిడుతూ ప్రేమిస్తారు...!
ఆ ప్రేమతో చంపేస్తారు..మాకు అర్దం కావు మీ భావలెప్పటికి...!
అప్పుడప్పుడు అడుగులో అడుగేస్తారు...
ఇంకొకప్పుడు ప్రతి అడుగుకు అడ్డుపడతారు...
మరొకప్పుడు అడుగులకు మడుగులొత్తుతారు...
మాకు అర్దం కావు మీ చర్యలెప్పటికి...!
మీరు సముద్రం లాంటి వారు...
మేము తీరాన్ని తాకే అలని మాత్రమే తాకగలం
కానీ..ఆ సముద్రపు లోతుని తెలుసుకోలెం...!
మేము తీరాన్ని దాటిన తుఫానుని మాత్రమే చూడగలం
కానీ..ఆ సాగరంలో సుడిగుండాలని గమనించలెం...!
మేము తీరాన్ని ముంచేసే సునామీని మాత్రమే గుర్తించగలం
కానీ..ఆ కడలిలో వచ్చే భూకంపాలని కనిపెట్టలెం...!
అయినాసరే మేము ఎప్పుడూ మిమ్మల్ని
అర్దం చేసుకునే ప్రయత్నం మానలేదు...!
మిమ్మల్ని అర్దం చేసుకోవాలని అనుకుంటున్న ప్రతిసారి...
మాకు మేము కొత్తగా పరిచయం అవతున్నాం...!
అయినాసరే మీరు మాకు ఎప్పుడూ అర్దంకారు...!

.

.

.

**మగువ సృష్టికి మూలం..జీవం పోసే దైవం...!**
**ప్రతీ మగువకి ఇది నా అంకితం...!🙏❤**

**~NAren❤**





**P.NARENDRA**
**190050053**

# STUDENT COORDINATORS

## CENTRAL TEAM

**PRESIDENT**



**V.ABHINAV**
**180050025**

**VICE-PRESIDENT**




**N.DHEERAJ**
**180050013**

**SECRETARY**



**K.BHUVAN SAI**
**190050027**

## DESIGNING LEAD



**P.NARENDRA**
**190050053**






HAPPY
# Women's Day